Happy 75th Independence Day

# క్రైమ్ THE మిర్రర్ ®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

ఆదివారం -8-6-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


# వీకెండ్ పార్టీ ప్రాణాలు తీసింది..

### అతివేగంతో వెళ్లి విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు

### ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు మృతి మరొకరికి తీవ్ర గాయాలు

ఘట్‌కేసర్, జూన్ 7: వీకెండ్ పార్టీ చేసుకుని అతివేగంతో వెళ్తుండగా కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొని.. ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ పరశురాం వివరాల ప్రకారం.. హయత్‌నగర్ మండలం, కుంట్లూరుకు చెందిన బత్తుల భార్గవ్ యాదవ్(23), సైనిక్‌పురికి చెందిన చేతి వర్షిత్(22), ఓల్డ్ అల్వాల్‌కు చెందిన ప్రవీణ్, వైజాగ్‌కు చెందిన దినేశ్‌లు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు శుక్రవారం రాత్రి ఎదులాబాద్ సమీపంలోని విహారి ఫామ్‌హౌస్‌లో వీకెండ్ పార్టీ చేసుకున్నారు.

2లో



# గోదావరిలో గల్లంతైన యువకులు

- ఆరుగురు యువకుల గల్లంతు
- ఘటన స్థలానికి చేరుకున్న ఎస్పై పవన్ కుమార్
- యువకుల కోసం గాలింపు చర్యలు

2లో

# వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పరిశుభ్రత పై అవగాహన




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బడంగ్పేట్ నగరపాలక సంస్థ కమిషనర్ సరస్వతి ఆధ్వర్యంలో వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆరవ రోజు కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లో అవగాహన ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పరిశుభ్రత, వ్యర్థాల విభజన, ప్రజారోగ్యం గురించి వివరణతోపాటు ట్రేడ్ లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న వ్యాపారులను గుర్తించడం వంటి వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసి శ్యాంసుందర్, డీఈ వెంకన్న, ఆర్వో వేణుగోపాల్ రెడ్డి, మేనేజర్ నాగేశ్వరరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ వంకాయల యాదగిరి, ఈఈ మౌనిక, వార్డు ఆఫీసర్లు, శానిటేషన్ సిబ్బంది, ఆర్పీలు మరియు ఎస్ఎస్జీలు తదితరులు పాల్గొన్నారు.



# గాలి దుమారం, వర్షం

జానపహాడ్ రోడ్డుపై విరిగి పడిన చెట్లు

**నల్లగొండ, (క్రైమ్ మిర్రర్):** మండలంలోని గుడుగుంట్లపాలెంలో శనివారం సాయంత్రం భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. నేరేడుచర్ల నుంచి జానపహాడ్ వెళ్లే రహదారిపై చెట్లు కూలడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వ్యవసాయ అవసరాల కోసం ఏర్పాటుచేసిన ట్రాన్స‌ఫార్మర్ కూలిపోయింది. పలుచోట్ల విద్యుత స్తంభాలు విరిగి విద్యుత సరఫరా నిలిచింది. చెట్లు విద్యుత తీగలమీద పడడంతో స్తంభాలు విరిగి తీగలు తెగిపోయాయి. చెట్లు కూలి రహదారి మీద పడడంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విద్యుత అధికారులు, పోలీసులు స్థానికుల సహాయంతో చెట్లు తొలగించే పనులు చేపట్టారు. విరిగిన స్తంభాలు, తెగిన తీగలను సరిచేసి విద్యుతను పునరుద్ధరించే పనులను ట్రాన్సకో అధికారులు చేపట్టారు.

# త్యాగమయ జీవితం బక్రీద్

### హాఫేజ్ సయ్యద్ మునవ్వర్ అలీ

### షాద్ నగర్‌లో ఘనంగా బక్రీద్ పండగ ఆధ్యాత్మిక వేడుకలు

### ఖుర్బానీ ద్వారా సమాజానికి త్యాగ సందేశం అందించండి

2లో





# గోదావరిలో గల్లంతైన యువకులు

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవ్ పూర్ మండలంలోని అంబట్ పల్లి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.. అంబట్ పల్లి గ్రామానికి చెందిన నలుగురు యువకులు కొర్లకుంట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు గ్రామంలో జరిగిన శుభకార్యానికి హాజరై కార్యక్రమం అనంతరం (శనివారం సాయంత్రం..) గోదావరిలో స్నానానికి వెళ్లగా గల్లంతయ్యారు. గల్లంతయిన వారు వివరాలు... మధుసూదన్ ( 18) శివ మనోజ్ (15), తోకరి రాజకుమారుడు తోకరి రక్షిత (13), కర్నాల సమ్మయ్య కుమారుడు కర్ణాల సాగర్ (16) కొర్లకుంట గ్రామానికి చెందిన పండు(18), రాహుల్ (19) కార్యక్రమం అనంతరం స్నానానికి వెళ్లి గల్లంతయినట్టు స్థానికుల సమాచారం. ఘటన స్థలాన్ని చేరుకున్న మహాదేవుడు ఎస్సై పవన్ కుమార్ సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకుంటున్నారు. మరియూ గల్లంతైన యువకుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు.

## వీకెండ్ పార్టీ ప్రాణాలు తీసింది..

అర్ధరాత్రి దాటిన తర్వాత క్రెటా కారు(టీఎస్ 08 హెచ్ఈ 5796)లో స్థానికంగా రోడ్లు, చెరువు వద్ద తిరిగి ఇంటికి వెళు_న్నారు. ఎదులాబాద్ సమీపంలోని మాదారం చౌరస్తా వద్ద అతివేగంగా వెళ్తుండగా కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. దీంతో కారు వెనుక డోర్ ఊడిపోయింది. కారులో ఉన్న భార్గవ్ యాదవ్, వర్షిత్‌లు కిందపడి అక్కడికక్కడే మృతి చెందారు. డ్రైవింగ్ చేస్తున్న ప్రవీణ్‌కు తీవ్ర గాయాలు కాగా దినేశ్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రవీణ్‌ను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# కాల్చి రమ్మంటే.. అమ్ముకుంటున్నారు



**షాద్ నగర్:** సృష్టి ఎంతో అద్భుతమైనది.. .సకల చరాచరాలతో నిండి ఉన్న దీన్ని అల్లాహ్ సృష్టించాడనీ.. ఆయన ప్రసాదించిన ఈ జీవితాన్ని ఆయన కోసం త్యాగం చేసేందుకు వెనుకాడకూడదని సందేశాన్నిచ్చేదే పండుగ బక్రీద్ అని సదర్ ఖాజీ సయ్యద్ ఇఫ్తాఖర్ అలీ అన్వర్, హాఫేజ్ సయ్యద్ మునవ్వర్ అలీలు పండగ సందేశాన్ని ప్రజలకు అందజేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ ఈద్గా వద్ద జరిగిన బక్రీద్ "ఈద్ ఉల్ ఆదా" నమాజ్ సందర్భంగా ముస్లిం సమాజానికి సందేశాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పండుగ ప్రవక్త ఇబ్రహీం త్యాగనిరతి, సహనశీలత, రుజు వర్తనలను తెలుపుతుందన్నారు. మానవాళికి మార్గదర్శకత్వం వహించడానికి దైవం పక్షాన అవతరించిన ప్రవక్తల్లో ఇబ్రహీం ఒకరనీ ఈ సకల చరాచర సృష్టికి కారకుడని, ఆయన పట్ల భక్తి, శ్రద్ధలు ప్రకటించడం ద్వారా ముక్తిని పొందవచ్చని జాతికి పిలుపునిచ్చారు. ఇస్లాంలో బక్రీద్ కు ప్రాధాన్యత ఉందనీ అన్నారు. శనివారం ఈ పండుగను ముస్లింలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఆర్థికంగా ఇబ్బందులు లేని ప్రతి వ్యక్తి ఖుర్బానీ ఇవ్వడం ఈ పండుగ సంప్రదాయం అన్నారు. ఖుర్బానీ ద్వారా వచ్చిన మాంసాన్ని మూడు భాగాలు చేసి ఒక వంతు పేదలకు, రెండో భాగాన్ని బంధుమిత్రులకు, మరో భాగాన్ని తమ కోసం వాడుకోవాలని వారు సూచించారు. అందరూ ఐకమత్యంగా ఉంటూ శత్రువులను సైతం ఈ పండుగ సందర్భంగా పలకరించాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని విషయాలు త్యాగనిరతిని పెంపొందించుకోవాలని కోరారు.

### సంఘటితం కావాలి..

దేశంలో జరుగుతున్న పరిణామాలను పరిశీలిస్తే ముస్లిం జాతినీ ఇబ్బందులకు గురి చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని మాజీ సదర్ ఖాజీ సయ్యద్ ముక్తదిర్ అలీ ఈ సందర్భంగా ఈద్గా వేదికపై మాట్లాడారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయన ముస్లిం సమాజంతో మాట్లాడుతూ.. వక్ఫ్, బాబ్రీ మసీదు అంశాలను ప్రస్తావించారు. ఏ విషయంలోనైనా ముస్లిం సమాజానికి హాని కలిగే విధంగా కొన్ని చట్టాలు కేంద్రం రూపొందిస్తుందని పేర్కొన్నారు. వీటిని ఎదుర్కోవడానికి ముస్లిం సమాజం సంగటితం కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## ట్రావెల్ బ్యాగులో మహిళ మృతదేహం.

**48 గంటల్లో కేసును ఛేదించిన పోలీసులు.**



**హైదరాబాద్:** బాచుపల్లి వద్ద ట్రావెల్ బ్యాగులో మహిళ మృతదేహం కేసును పోలీసులు 48 గంటల్లోనే ఛేదించారు. ఆమెతో సహజీవనం చేస్తున్న వ్యక్తే హత్య చేసినట్లు తేల్చారు. ఈ కేసు వివరాలను బాలానగర్ జోన్ డీసీపీ సురేశ్‌కుమార్ వెల్లడించారు. తారా బెహరా (33), విజయ్ తోఫా (30) నేపాల్‌కు చెందినవారు. అక్కడ ఉండగానే వీరిద్దరికీ ఫేస్‌బుక్ ద్వారా పరిచయం ఏర్పడింది. అప్పటికే తారాకు ఇద్దరు పిల్లలున్నారు. సహజీవనం చేయాలని ఇద్దరూ నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో నేపాల్ నుంచి హైదరాబాద్ వచ్చి కాపురం పెట్టారు. కొన్ని రోజుల క్రితం తారా గర్భం దాల్చింది. తనకు ఇద్దరు పిల్లలున్నారని.. అబార్షన్ చేయించుకుంటానని విజయ్‌తో ఆమె చెప్పింది. అందుకు అతడు అంగీకరించలేదు. పిల్లల్ని కని నేపాల్‌కు తీసుకెళ్దామని చెప్పాడు. అందుకు తారా నిరాకరించడంతో ఇద్దరి మధ్య గొడవలు జరిగాయి. తన డిమాండ్‌ను అంగీకరించకపోవడంతో ఆమెను హతమార్చాలని విజయ్ నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో ఉరి బిగించి తారాను చంపాడు. కూకట్‌పల్లిలో ట్రావెల్ బ్యాగుని కొనుగోలు చేసి మృతదేహాన్ని అందులో పెట్టి బాచుపల్లి ప్రాంతంలో పడేశాడు. నిందితుడు విజయ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీసీపీ తెలిపారు.

## జులై 7 న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవన్ని ఘనంగా నిర్వహించండి.

**మేడ్చల్ :** జిల్లా కేంద్రంలోని నాచారం బహుజన సాహిత్య అకాడమీ కార్యాలయం ఈ రోజు ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జిల్లా అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశనికి జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా తిప్పారపు లక్ష్మణ్ మాదిగ జిల్లా ఇంచార్జీ గారు పాల్గొని మాట్లాడుతూ...జులై 7 న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రతి గ్రామంలో నిర్వహించాలని, అదే విధంగా ప్రతి గ్రామములో గ్రామ కమిటీ వేయాలని పిలుపునిచ్చారు. గౌరవ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారు తన జీవితాన్ని మాదిగ సమాజం కోసం అంకితం చేసాడని,ప్రతి సంక్షేమ పథకం లో మంద కృష్ణ మాదిగ గారి పోరాటం ఉందని వారు అన్నారు....మాదిగ జాతి కోసం పోరాడుతూనే సమాజంలో సబ్బండ వర్గాల శ్రేయస్సు కోసం పాటు పడిన వ్యక్తికి పద్మశ్రీ రావడం ఎంతో సంతోషాదయకమని,ఆ పద్మశ్రీ పేద వర్గాలకు వచ్చిందని వారు అన్నారు. జాతి కోసం చేసిన పోరాటాన్ని గ్రామాలలో తెలియజేయాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని,దాంట్లో భాగంగా %బాజుణ% స్క్రీన్ లు ఏర్పాటు చేసి ఉద్యమ ప్రస్థానాన్ని చూపించాలని అన్నారు.అదే విధంగా ఉద్యమనికి అండగా ఉన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞత తెలియజేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జాతీయ కళామండలి నాయకుల బచ్చలికూర స్వామి , శ్రీనివాస్ అన్ని మండలలా నుండి నాయకులూ పాల్గొన్నారు

# బాబు జగ్జీవన్ రావ్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షులుగా నోముల స్వామి
- ప్రధాన కార్యదర్శి గా ముత్యాల శివకుమార్



**రామన్నపేట క్రైమ్ మిర్రర్:** గ్రామ ప్రజలు, సంఘం సభ్యుల ఆధ్వర్యంలో రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో బాబు జగ్జీవన్ రావ్ యువజన సంఘం సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ సంఘం అధ్యక్షుడిగా నోముల స్వామి, ఉపాధ్యక్షుడిగా చిప్పలపల్లి స్వామి, ప్రధాన కార్యదర్శి ముత్యాల శివ కుమార్, సహాయ కార్యదర్శిలుగా ముత్యాల సాయిలు, చిప్పలపల్లి అంజయ్య, నోముల మల్లేష్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం బాబు జగ్జీవన్ యువజన సంఘం నూతన అధ్యక్షుడు నోముల స్వామి మీడియాతో మాట్లాడుతూ.. నీర్నెముల గ్రామ అభివృద్ధిలో బాబు జగ్జీవన్ యువజన సంఘం కృషి ఎనలేనిదని అన్నారు. బాబు జగ్జీవన్ యువజన సంఘం అభివృద్ధికి, అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని, అందుకు గ్రామ ప్రజల, సంఘ సభ్యుల సహకారం అందించాలని కోరారు. సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు బాబు జగ్జీవన్ రావ్ యువజన సంఘం సభ్యులకు, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీర్నెముల గ్రామ ప్రజలు, బాబు జగ్జీవన్ రావ్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్.

- బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న
- ఎస్సై జగన్,
- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ రజాక్



**సంస్థాన్ నారాయణపూర్, జూన్ 07( క్రైమ్ మిర్రర్ ):** బక్రీద్ పండుగను పురస్కరించుకొని సంస్థాన్ నారాయణపూర్ మండలం కేంద్రంలో జనగాం గ్రామంలోనీ స్థానిక ఈద్గా వద్ద బక్రీద్ పండుగను (ఈద్ -ఉల్- అద) ముస్లింలు నూతన దుస్తులు ధరించి ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలలో ఎస్సై జగన్ పాల్గొని ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ రజాక్ మాట్లాడుతూ త్యాగానికి ప్రతికగా బక్రీద్ పండుగ, దైవ ప్రవక్త ఇబ్రహీం అలైహి వసల్లం మహోన్నత త్యాగాన్ని పురస్కరించుకొని బక్రీద్ ని భక్తి,భావం,విశ్వాసం, కరుణ,ఐక్యతకు,త్యాగనిరతికి ప్రతీకగా పండుగ బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు 'ఈద్ ముబారక్'.తెలియచేశారు. త్యాగ బుద్ధిని,నిజమైన భక్తి ప్రపత్తులు కలిగి ఉన్నవారే దైవ కృపకు పాత్రులు అవుతారు అనే సూక్తిని బక్రీద్ మనకు తెలియజేస్తుందనీ ఆయన అన్నారు.నేటి ఆధునిక కాలంలో సాటి మనిషిని ప్రేమించే వారే నిజమైన దైవ భక్తులనీ హజ్రత్ ఇబ్రహీం అలైహి వసల్లం స్ఫూర్తిగా అందరూ సాటి వారిని ఆదరిస్తూ సహృదయంతో ముందుకు సాగాలని ఆయన కోరడం జరిగింది. మత గురువు నమాజు చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం ముస్లీం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ వేడుకలలో తుర్క కాశ కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్, మైనారిటీ సోదరులు మహ్మద్ మునీర్, ఎజాస్, మహ్మద్ ఉస్మాన్, అజీమ్, కరీం, ఖాసీం, ఫేరోజ్, అహ్మద్, జిలానీ, సలీం, షరీఫ్, నజీర్,తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతిలో దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు రసీదు ఇవ్వాలి



- రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఆకుల ధర్మయ్య

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రైతు సంఘం చౌటుప్పల మున్సిపాలిటీ నూతన కమిటీ ఏర్పాటుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆకుల ధర్మయ్య మాట్లాడుతూ... భూ భారతిలో మున్సిపాలిటీ, మండలం లోని వ్యవసాయ భూములకు ప్రతి సర్వే నెంబర్ సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. చెరువులు, కుంటలు పూడిక తీసి మరమ్మత్తులు చేసి నీటితో నింపేలా ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి రైతుకు రైతు బీమా ఇవ్వాలని, వ్యవసాయదారులకు విత్తనాలు, ఎరువులు, సబ్సిడీ మీద అందివ్వాలని కోరారు. భూ భారతిలో దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు రసీదు ఇవ్వాలని అన్నారు. సన్న కారు రైతులకు సబ్సిడీ మీద బోర్లు వేయాలని, పాడి పశువులను ఇవ్వాలని అని అన్నారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం చౌటుప్పల్ మున్సిపల్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. నూతన అధ్యక్షులుగా బొడ్డు అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆకుల ధర్మయ్య, కోశాధికారిగా పర్ని ధర్మారెడ్డి, ఉపాధ్యక్షులుగా సప్పిడి శ్రీనివాసరెడ్డి లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోశిక కరుణాకర్, అంతటి అశోక్, బోయ యాదయ్య, కృష్ణ, మహేష్, పాండు, ఐలయ్య, చంద్రయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన

- జిట్ట నగేష్




**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండల కేంద్రంలో శనివారం నాడు ముస్లిం సోదరులకు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ శుభాకాంక్షలు తెలిపారు.స్థానిక ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన మైనారిటీ సోదరులను సిపిఎం బృందం తో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఐతరాజు యాదయ్య,జిట్ట స్వామి, గోధుమగడ్డ మల్లారెడ్డి, మైనార్టీ నాయకులు యం డి గౌస్, అఫ్సర్,మోహిన్,ఖమ్రుద్దీన్,జహంగీర్,ఖాజా , సలీం,మన్నన్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొన్న గుండాల నరేష్

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణ కేంద్రంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు మొక్కలు నాటి అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ నరేంద్ర మోడీ విజయవంతంగా 11 సంవత్సరాల పరిపాలనలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ భారతదేశాన్ని ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా 11 సంవత్సరాల గుర్తుగా ప్రతి బూత్ లో ప్రతి మండల పట్టణ కేంద్రాల్లో బిజెపి నాయకులు కార్యకర్తలు 11 మొక్కలు నాటాలని మోడీ పిలుపుమేరకు ప్రపంచ పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునివ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి నాయకులు మాస శ్రీనివాస్ చికిలం మెట్ల అశోక్ బుడిగే అశోక్ పొట్లపల్లి నర్సింహా గౌడ్ బండ మధుకర్ రెడ్డి పల్స శ్రీనివాస్ పబ్బు వెంకన్న చిన్నిని జాని శుభాష్ గౌడ్ నడింపల్లి శ్రీను మునుకుంట్ల గణేష్ కందుకూరి నవీన్ జయరాపు రామకృష్ణ బానుక ఉదయ్ కడింగి నాగారాజు నల్ల మల్లారెడ్డి ముక్కముల పరమేష్ దామరోజు నాగరాజు చిట్యాల రామన్నపేట బి జె పి మండల నరకట్పల్లి కట్టంగూర్ నకిరేకల్ జిల్లా నాయకులు పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## చెకూరి గణేష్ కు దళిత రత్న అవార్డు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెదకాపట్టి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెకూరి గణేష్ వివిధ రూపాలలో నిరంతరం పోరాటాలని కొనసాగిస్తూ, ఆయన సేవలు గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్ చేతుల మీదుగా జగ్జీవన్ రావ్ జయంతి ఉత్సవాల లో భాగంగా దళిత రత్న అవార్డును అందజేయడం జరిగింది అనంతరం గణేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థి యువజన ప్రజా సమస్యలపై తన వంతు పాత్ర పోషించి పోరాటం చేస్తారని అన్నారు నాకు అవార్డు రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి గణేష్ కృతజ్ఞాతలు తెలిపారు

## ఆపదలో ఉన్న కుటుంబానికి ఆసరాగా ఆర్ కే సేవా ఫౌండేషన్....

**దేవరకొండ టౌన్ జూన్ 07 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** ఆర్ కే సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రోజు దేవరకొండ లోని 3వ వార్డ్ కు చెందిన ఎండీ. ఖాదర్ పాషా కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయలతో బాధ పడుతున్న విషయం తెలుసుకొని వారి కుటుంబానికి ఆసరాగా అయిదు వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ వారి కుటుంబానికి గృహ అవసరాల నిమిత్తం సరుకులను మా ఫౌండేషన్ తరుపున ఇస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 3వ వార్డ్ బి ఆర్ ఎస్ ప్రెసిడెంట్ ఎండీ జాఫర్,ఉప అధ్యక్షులు మాస్టర్ శ్రీను ప్రధాన కార్యదర్శి పొట్ట విజయకుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు



## మూసి నీటి కాలుష్య ప్రక్షాళన చేసి,గోదావరి జలాలను అందించాలని డిమాండ్

**సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** మూసి నీటి కాలుష్య ప్రక్షాళన చేసి, ఆ పరివాహక ప్రాంతానికి గోదావరి జలాలను అందించాలని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలో శనివారం స్థానిక కా ,మేకల లింగయ్య స్మారక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలేరు నియోజకవర్గం లో ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో ఆరునూరైనా మూసి ప్రక్షాళన పూర్తి చేస్తామని హామీ ఇచ్చినా,మూసి ప్రక్షాళన కోసం 1,50,000 కోట్ల రూపాయలు కేటాయించి, మూసీ సుందరీకరణ పనుల పేరుతో కాకుండా కాలుష్యము నివారణకు కృషి చేసి, గోదావరి జలాలను అందించాలని కోరారు. రామన్నపేట లో అధానీ గ్రూప్ వారు చేపట్టే అంబుజా సిమెంట్ కంపెనీ విషయం లో ఆ మండలం తో పాటు చిట్యాల మండల ప్రజలు ప్రజాభిప్రాయ సేకరణ మీటింగ్ లో ముక్త కంఠంతో వ్యతిరేకించి, నిరసనలు వ్యక్తం చేస్తే ఇప్పటి వరకు ప్రభుత్వం ఎలాంటి ప్రకటనలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆసరా పెన్షన్ రూ, 4000/, ప్రతి మహిళ కు నెలకు రూ,2500/- లు ఇవ్వలేదని, ఇండ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు పనులు వేగవంతం చేయాలని కోరారు. యస్ యల్ బి సి ప్రమాదం తో సొరంగం పనులు పెండింగ్ లోకి నెట్టి వేయబడినాయని విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మండల పార్టీ నాయకులు ఐతరాజు యాదయ్య, బొబ్బిలి సుధాకర్ రెడ్డి,జిట్ట స్వామి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఆత్మరక్షణ కొరకు ప్రత్యేక కరాటే శిక్షణ కార్యక్రమాలు

**ప్రభుత్వ పాఠశాలలో**

**పెద్ద కాపర్తిలో జయశంకర్ బడిబాట కార్యక్రమం**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం విద్యాశాఖ నిర్ణయం మేరకు జూన్ 6 నుండి 19వ తారీకు వరకు బడిబాట రోజు వారి కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పెద్ద కాపర్తి గ్రామంలో ప్రధానోపాధ్యాయులు లుకేందర్ రెడ్డి మరియు భవాని ఆధ్వర్యంలో వీధి వీధి ఇల్లు తిరుగుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం గొప్ప కార్యక్రమాలను రూపొందించిందని, అత్యంత అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన ఉంటుందని, మా పాఠశాలకు కల్పిస్తున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలతో పాటుగా నాణ్యమైన రెండు జతల యూనిఫాంలో అందించి ప్యూరిఫైడ్ వాటర్ తో కూడిన రాగి జావా పౌష్టిక ఆహారంతో కూడిన మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా అమలు చేస్తుందని అన్నారు. డిజిటల్ క్లాసులు, పుస్తకాలు, ప్రతి విద్యార్థికి , కంప్యూటర్ ఎడ్యుకేషన, ఫ్రీ ఇంగ్లీష్ మీడియం, పిల్లలకు పోషకాహారాలతో కూడినటువంటి భోజనం ప్రభుత్వం అమలు చేస్తుంది. బాలికల ఆత్మరక్షణ కొరకు ప్రత్యేక కరాటే శిక్షణ కార్యక్రమాలు కూడా ప్రభుత్వ స్కూల్లోనే నేర్పించడం జరుగుతుందని అన్నారు

## త్యాగానికి ప్రతీక బక్రీద్...!

**ఘనంగా ఏక్ మామిడిలో బక్రీద్ పండుగ వేడుకలు..!**

**ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఏక్ మామిడి మజీద్ కమిటీ అధ్యక్షులు రఫి...!**



**క్రైమ్ మిర్రర్ /జూన్ (7)వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** స్వార్థం, అసూయ,రాగద్వేషాలను విడిచిపెట్టి మానవుల్లో త్యాగాన్ని వ్యాపింపచేయడమే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశమని ఏక్ మామిడి మజీద్ కమిటీ అధ్యక్షులు రఫి ఉద్ఘాటించారు. శనివారం బక్రీద్ పండుగ పురస్కరించుకొని నవాబ్ పేట్ మండలం ఏక్ మామిడి గ్రామంలో బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏక్ మామిడి మజీద్ కమిటీ అధ్యక్షులు రఫి మాట్లాడుతూ దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగ నిరతి స్ఫూర్తితో ప్రజలు సత్యం,న్యాయం,ధర్మం, త్యాగం, సహనం, పరోపకారం, బాధ్యతాభావాన్ని అలవరచుకోవాలని కోరారు. బక్రీద్ పండుగ భక్తి, నమ్మకానికి ప్రతీకని,ఇది త్యాగాన్ని ప్రాతినిధ్యం వహించే పవిత్ర పర్వదినం అన్నారు. ఈ పండుగ అందరి జీవితాల్లో సుఖం, శాంతి, ఐక్యతను నింపాలి" అని చెప్పారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు పరస్పరం ఆలింగనాలు చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకలో ఉపాధ్యక్షులు ఖదర్, సెక్రటరీ ఫెరోర్,క్యాషియర్ ఎండీ,రహీం, రహమాత్, మజీద్ కమిటీ సభ్యులు, ముస్లిం పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, జూన్ 07 (క్రైమ్ మిర్రర్) :** బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని కెపిహెచ్ బి ఈద్గాలో శనివారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ తో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ త్యాగ నిరతని చాటే ఈదుల్.. ఆదా ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకున్నారని ఆ అల్లా దయతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.




# చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ



**భువనగిరి, జూన్ 07(క్రైమ్ మిర్రర్):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజు కూలీ 600 రూపాయలు చెల్లించాలని, ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసం ఈ నెల 9న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కమిషనర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్రలను చేస్తున్నదని విమర్శించారు. ఈ కుట్రలకు వ్యతిరేకంగా మున్సిపల్ పట్టణాల్లో, నగర పంచాయతీల్లో ఉపాధి హామీ పనులను కల్పించాలని, పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని, ఉపాధి హామీ కార్మికులకు గడ్డపార, తట్ట, పారా, కొడవలి, గొడ్డలి పనిముట్లు ఇవ్వాలని, పని ప్రదేశంలో కార్మికులకు తాగడానికి మంచినీరు ప్రతి గ్రామ పంచాయతి నుండి అందించాలని కోరారు. పని ప్రదేశంలో నీడ కోసం టెంట్, ప్రమాదంలో గాయపడితే చికిత్స కోసం మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని, నూతన జాబు కార్డులను దరఖాస్తు చేసుకున్న వారందరికి ఇవ్వాలి, ఖాళీగా ఉన్న ఫీల్డ్ భర్తీ చేయాలని అన్నారు. పని ప్రదేశంలో కూలీలను రోజుకు రెండు సార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాని డిమాండ్ చేశారు. సమ్మర్ అలవెన్సులు, నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీలు చట్ట ప్రకారం ఇవ్వాలని, ఆధార్ కార్డుతో లింక్, ఆన్ లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతల ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతిని రద్దు చేయాలని, చేసిన పనికి వారం వారం పే స్లిప్పులు ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి, ఫీల్డ్ అసిస్టెంట్లను పర్మినెంట్ చేసి నెలకు 25 వేల రూపాయలు ఇవ్వాలని, వాచర్లను, సీనియర్ మేట్లను ప్రత్యేకంగా గుర్తించాలని, సంవత్సరం మొత్తం పనులు కల్పించాలని, అర్హత కలిగిన వారికని ఎఫ్.ఏ.లు గా ప్రమోషన్ సూచించారు. పని ప్రదేశంలో ప్రమాదం జరిగి కార్మికులు గాయపడితే ఏ ఆసుపత్రికలోనైనా ఉచిత వైద్యం చేయించాలని, పని చేయని రోజులలో కూడా కూలీ డబ్బులు చెల్లించాలని, పని ప్రదేశంలో ప్రమాదం జరిగి మరణిస్తే 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, పని కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పని ఇవ్వకుంటే చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన సోషల్ ఆడిట్ కమిటీలో వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులకు కూడా అవకాశం కల్పించాలనే డిమాండ్స్ తో నిర్వహిస్తున్న మహా ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు.



# త్యాగానికి సమ రహస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ

**గుండాల క్రైమ్ మిర్రర్:యాదాద్రి భువనగిరి జిల్లా:** త్యాగానికి సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని మాజీ జిల్లా కో ఆప్షన్ మెంబర్ ఎండి ఖలీల్ అన్నారు బక్రీద్ పండుగను పురస్కరించుకుని శనివారం రోజునా గుండాల మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ఈదుల్ అదా నమాజు ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు అనంతరం ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు ఒకరికొకరు అలై బలై చేసుకున్నారు ఈ సందర్భంగా మాజీ జిల్లా కో ఆప్షన్ ఎండి ఖలీల్ మాట్లాడుతూ బక్రీద్ అనేది త్యాగానికి విశ్వాసానికి అల్లాహ్ కి విధేయతకు ప్రతీక ప్రవక్త ఇబ్రహీం (అలైహిస్సలాం) చేసిన త్యాగం మనందరికీ నిస్వార్థత ధైర్యం భక్తి అనే విలువల్ని గుర్తు చేస్తుంది ప్రేమ త్యాగం సహనం పరోపకారానికి ప్రతిరూపకంగా బక్రీద్ వేడుకలు జరుపుకోవడం ఆనందకరమని పేర్కొన్నారు ప్రతి ఒకరు కులమతాలకు అతీతంగా పరమత సహనం పాటిస్తూ సోదర భావంతో కలిసిమెలిసి జీవించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సదర్ షాబుద్దీన్ మాజీ మండల కో ఆప్షన్ ఎండి షర్ఫుద్దీన్ అన్వర్ బురాన్ సిరాజ్ ఇర్ఫాన్ అబ్బాస్ జలీల్ ఖుద్భుద్దీన్ జహంగీర్ గౌస్ రహమత్ యాకూబ్ ఆదిల్ ఆజాం సఫాన్ నమాజ్ ఖలిద్ నూరుద్దీన్ బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి సమ రహస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ

- నూతనంగా నిర్మించిన ప్రార్థన మందిరాన్ని ఆవిష్కరించిన గార్లపాటి సోమిరెడ్డి

**గుండాల క్రైమ్ మిర్రర్:యాదాద్రి భువనగిరి జిల్లా:** త్యాగానికి సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని గార్లపాటి సోమిరెడ్డి అన్నారు ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపి నూతనంగా నిర్మించిన ప్రార్థన మందిరాన్ని ఆవిష్కరించారు బక్రీద్ పండుగను పురస్కరించుకుని శనివారం రోజునా గుండాల మండల కేంద్రంలోని గంగాపురం గ్రామంలో ఈద్గా వద్ద ఈదుల్ అదా నమాజు ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు అనంతరం ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు ఒకరికొకరు అలై బలై చేసుకున్నారు ఈ సందర్భంగ బక్రీద్ అనేది త్యాగానికి విశ్వాసానికి అల్లాహ్ కి విధేయతకు ప్రతీక ప్రవక్త ఇబ్రహీం (అలైహిస్సలాం) చేసిన త్యాగం మనందరికీ నిస్వార్థత ధైర్యం భక్తి అనే విలువల్ని గుర్తు చేస్తుంది ప్రేమ త్యాగం సహనం పరోపకారానికి ప్రతిరూపకంగా బక్రీద్ వేడుకలు జరుపుకోవడం ఆనందకరమని పేర్కొన్నారు ప్రతి ఒకరు కులమతాలకు అతీతంగా పరమత సహనం పాటిస్తూ సోదర భావంతో కలిసిమెలిసి జీవించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఎండి యూసఫ్ అలీ ఎండి సర్దార్ మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు .



# చౌటుప్పల్ లో ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు

- విశ్వాసానికి, కరుణ, ఐక్యతకు ప్రతీక బక్రీద్
- అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో బక్రీద్





**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో శనివారం బక్రీదు పండుగ సందర్భంగా మసీదులు, ఈద్గా వద్ద ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం మత పెద్దలు మాట్లాడుతూ... విశ్వాసానికి, కరుణ, ఐక్యతకు ప్రతీక బక్రీద్ పండుగ అని అన్నారు. బక్రీద్ పండుగ రోజున సమస్త మానవాళికి శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ త్యాగ నిరతికి, ధర్మ నిబద్ధతకి ప్రతీక అని పేర్కొన్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో బక్రీద్ పండుగ జరుపుకున్నారు. ఈద్గా ప్రాంగణంలో నమాజ్ ఆచరించి పరస్పరం బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బక్రీద్ పండుగ ప్రాముఖ్యత ఖురాన్ ప్రకారం%ౌ% అల్లాహ్ అత్యంత ప్రీతిపాత్రంగా ప్రేమించే ఇబ్రహీం దంపతులకు 80 ఏళ్లు దాటినా సంతానం కలగలేదు. చుట్టుపక్కలవారు ఇబ్రహీం దంపతులను హేళన చేసేవారు. ఒకరోజు అల్లాహ్ ఇబ్రహీం కలలో కనిపించి.. నీకు ఏం కావాలి అని అడుగుతాడు. సంతానం కావాలనడంతో మూస అనే కొడుకును ఇబ్రహీంకు అల్లాహ్ ప్రసాదిస్తాడు. కొన్నేళ్ల తర్వాత దేవుడు ఇబ్రహీం నిజాయితీని పరీక్షించేందుకు అత్యంత ఇష్టమైన దాన్ని తనకు బలి ఇవ్వాలని కోరతాడు. తనకు అత్యంత ప్రీతికరమైనది తన కొడుకేనంటూ, అంతకంటే విలువైనది ఏదీ లేదంటూ ఇబ్రహీం దేవుడికి విన్నవిస్తాడు. దేవుడి కోరిక మేరకు కొడుకును సైతం బలి ఇవ్వడానికి ఇబ్రహీం సిద్ధపడతాడు. ఇబ్రహీం త్యాగాన్నిమెచ్చిన అల్లాహ్ ప్రాణ త్యాగం వద్దని ఏదైనా జీవిని బలి ఇవ్వాలని కోరతాడు. అనంతరం ఇబ్రహీం గొర్రె పిల్లను బలి ఇస్తాడు. నాటి నుండి ముస్లింలు అల్లాను పూజించే క్రమంలోనే గొర్రెను బలి ఇచ్చి మాంసాన్ని ఇతరులకూ వితరణ చేయడం ఆనవాయితీగా వస్తోంది. దీన్నే పూర్వం నుంచి బక్రీద్ పండగగా జరుపుకుంటున్నారు.

# మునుగోడు ప్రజల గోడు పట్టించుకోని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు డా%శ్రీశ్రీ%నాగం వర్షిత్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపుర్, జూన్ 07(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలోని జై హింద్ ఫంక్షన్ హాల్లో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్వీరాజు గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన బిజెపి మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ సమర్ధవంతమైన నిర్ణయాత్మక నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని అంతేకాకుండా వికసిత్ భారత్ లక్ష్యం సాకారం దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుందని,అయోధ్య రామ మందిర నిర్మాణం,370 ఆర్టికల్ రద్దు,సర్జికల్ స్ట్రైక్,ఆపరేషన్ సిందూర్ తో పాటు 2014కు ముందు మన దేశంలో 36% ఉన్న పేదరికం గత 11 సంవత్సరాల మోదీ సుపరిపాలనలో 9 శాతానికి తగ్గిందని అదేవిధంగా డిజిటల్ చెల్లింపులలో ప్రపంచం మొత్తంలో మన దేశం వాటా 40 శాతానికి పెరిగిందని ఇలా ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకొని యావత్ దేశం ప్రధానమంత్రి కి అభినందన లు తెలుపుతోందని అన్నారు. ఇదే మన తెలంగాణ రాష్ట్రం విషయానికి వచ్చినట్లయితే విభజన తర్వాత ధనిక రాష్ట్రంగా ఉన్న మన తెలంగాణ రాష్ట్రం గత బిఆర్ఎస్ పాలనలో, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఒకరికొకరు పోటీపడి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి పాలనను అటకెక్కించారని ఆయన అన్నారు ఇక స్థానిక మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే ఏమైనా ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ఆయనకు ప్రజలు గుర్తుకు వస్తారని అట్టి ఎన్నికలలో విచ్చలవిడిగా మద్యాన్ని పంపిణీ చేసి,డబ్బులను పంపిణీ చేసి గెలిచిన రాజగోపాల్ రెడ్డి ఇవాళ బెల్ట్ షాపులను బందు చేపించానని చెప్పుకోవడం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉన్నదని ఆయన ఎద్దేవా చేశారు హైదరాబాదుకు కూతవేటు దూరంలో ఉన్న సంస్థాన్ నారాయణపుర్ మండలంలో కొన్ని దశాబ్దాలుగా సాగునీరు లేక ఈ ప్రాంత ఈ మండల రైతులు మరియు రైతు కూలీలు హైదరాబాద్ కు వలస వెళ్లి జీవనోపాధి గడుపుతున్నారని, అంతేకాకుండా నారాయణపుర్ మండలంలోని అల్లం దేవి చెరువు గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లగూడెం నాగం వారి గూడెం గుజ్జ గ్రామపంచాయతీ పరిధిలోని ఏపూర్ కు వెళ్లే రోడ్డు లింగ వారి గూడెం వెళ్లే రోడ్డు చల్మెడ గ్రామానికి వెళ్లే రోడ్డు, కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాలకు వెళ్లే రోడ్లతో పాటు అనేక గ్రామాలకు లింకు రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలలో రేషన్ షాపు లేక మండలంలోని పలు గ్రామాల ప్రజలు గిరిజన ప్రాంతాల ప్రజలు పక్క గ్రామానికి వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకునే క్రమంలో మహిళలు,వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కూడా స్థానిక మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి చీమకుట్టినట్టైనా లేదని ఆయన అన్నారు.అదేవిధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఇండ్లను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అనే పేరు మార్చి అర్హులైన పేదలకు లబ్ధిదారులుగా గుర్తించకుండా ఆల్రెడీ ఇండ్లు ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం సిగ్గుచేటని ఆయన అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఏ ఒక్క గ్యారంటీని కూడా నెరవేర్చలేమని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం సిగ్గుచేటని ఆయన అన్నారు, టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల అసమర్ధ పాలనతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు విసిగి వేజారిపోయారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు ప్రజలు ఓట్లు వేసి గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని దానికోసం ప్రజా సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని స్థానిక మండల బిజెపి నాయకులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి మండల ఇన్చార్జి,జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్, యాదవ్ ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు, జిల్లా నాయకులు భాస్కర నరసింహ గౌడ్ వంగరి రఘు,సూరపల్లి శివాజీ, నందగిరి జగత్ కుమార్, జక్కర్తి బిక్షం,ఆత్మారి రాములు,కొర్ర నరేందర్ నాయక్,బండమీది కిరణ్,చిలువేరు వెంకటేష్,సంపతి సుధాకర్ రెడ్డి,కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్,ఎలిజాల శీను,సుర్వి వెంకటేష్ గౌడ్,కార్యదర్శిలు జక్కర్తి నరసింహ,నర్రి లక్ష్మీనరసింహ,కోడూరి బీరయ్య,జర్పుల వినోద్ కుమార్,సంగిశెట్టి లక్ష్మీనారాయణ,కుకుడాల మహేందర్ రెడ్డి,సుర్వి లింగస్వామి గౌడ్,ఉష్కాగుల గిరిబాబు గౌడ్,గూడూరు మంజునాథ్ రెడ్డి,గుండె మల్లేష్ యాదవ్,నెల్లికంటి శ్రీశైలం గంజి సునీల్,ముక్కెర్ల లింగస్వామి యాదవ్,పాలకూర్ల లింగస్వామి గౌడ్,అంతటి వెంకటేష్ గౌడ్,వంటల గణేష్ యాదవ్,సుర్వి సురేష్ గౌడ్ గోధుమ గడ్డ జంగారెడ్డి,గోధుమ గడ్డ మహేందర్ రెడ్డి,గోధుమగడ్డ జంగారెడ్డి,గుండు జంగయ్య గౌడ్,సుర్వి నరేష్ గౌడ్,ఎలిమినేటి శ్రీనివాస్ రెడ్డి,వంటల లింగస్వామి యాదవ్,సాయి గౌడ్,బిజెపి మండల పదాధికారులు శక్తి కేంద్రాల ప్రబారీలు, ప్రముఖ్ లు,బూత్ అధ్యక్ష,కార్యదర్శులు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# భూ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేత...



**దేవరకొండ టౌన్ జూన్ 07 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మర్రిచెట్టు తండా గ్రామ రైతుల యొక్క భూ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మార్వో కి రైతులతో కలిసి మర్రి చెట్టుతండా మాజీ సర్పంచ్ శ్రీను నాయక్ వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భూభారతి చట్టంలో భాగంగా భూ సమస్యల పరిష్కారం కొరకు నేడు దేవరకొండ మండలంలో ని కొండ భీమనపల్లి గ్రామ రైతు వేదికలో ఎమ్మార్వో మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో భాగంగా మా మర్రి చెట్టు తండా గ్రామ రైతుల యొక్క భూ సమస్యలను పరిష్కరించాలని దేవరకొండ ఎమ్మార్వో మధుసూదన్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందించారు, వారు మాట్లాడుతూ గ్రామంలో రైతులు పట్టా కలిగి ఉన్న కొన్ని సర్వే నెంబర్లు ఆన్లైన్ లో కనిపించడం లేదని, కోర్టు డిగ్రీ రికార్డు ద్వారా పట్టా కలిగి ఉన్న రైతుల భూమిని సర్వే చేసి భూ రికార్డు ఆన్లైన్ నందు నమోదు చేసి పట్టా మంజూరు చేయాలని చేయాలని ఎమ్మార్వో కి వినతి పత్రాన్ని అందించారు. వారి వెంట మర్రిచెట్టు తండా గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

## యాదగిరిగుట్టలో జరిగే సిపిఎం శిక్షణతరగతులను జయప్రదం చెయ్యండి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు: బూర్గు కృష్ణారెడ్డి



**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** ఈ నెల 9,10,11 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే సిపిఎం పార్టీ జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చెయ్యాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు . శనివారం చౌటుప్పల మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య అధ్యక్షత వహించారు. అనంతరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ... సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గం, మండల కమిటీ సభ్యులు, ప్రజాసంఘాల జిల్లా ఆఫీస్ బేరర్ శాఖ కార్యదర్శులను యాదగిరిగుట్ట లో జరిగే సిపిఎం జిల్లా క్లాసులను జయప్రదం చేయాలని కోరారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆధునిక కాలంలోను సమాజాన్ని తిరోగమానం వైపు తీసుకెళ్తాతుందని, ప్రపంచంలో ఎన్నో దేశాలు మన రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని తమ రాజ్యాంగాలను రూపొందించుకున్నాయని, కాని భారత దేశంలోని మతోన్మాద శక్తులు రాజ్యాంగం పై దాడులు చేస్తూ, దేశాన్ని అన్ని విధాల ఆదోగతి పాలు చేస్తున్నాయని విమర్శించ్చారు. పార్టీ కార్యకర్తల త్యాగాలు, పోరాటాలపై నిర్మితమైన చరిత్రను గుర్తుచేస్తూ, సమాజంలో దోపిడీ శక్తులకు వ్యతిరేకంగా నిరంతరం ప్రజల హక్కులు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం సాగించే విధంగా అనేక అడ్డంకులను అదిగమిస్తూ, పార్టీని భలోపేతం దిశగా కార్యకర్తలను నిర్మాణపరంగా తయారు చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న జిల్లా క్లాసులను జయప్రదం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మండల కమిటీ సభ్యుల చీరిక సంజీవరెడ్డి, పొట్ట శీను, అంతటి అశోక్, బోధాస్ వెంకటేష్, కొండే శ్రీశైలం, బోయ యాదయ్య, కొంతం సుశీల, చెరుకు లక్ష్మమ్మ, మీసాల శీను తదితరులు పాల్గొన్నరు.

## శంకర్ పల్లి లో అయ్యప్ప స్వామి రథోత్సవం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్ పల్లి పట్టణంలో నెలకొన్న అయ్యప్ప స్వామి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవము సందర్భంగా జరుగుతున్న పూజా కార్యక్రమంలో భాగంగా నేడు శంకర్పల్లి పురవీధుల్లో గుండా అయ్యప్ప స్వామి రథోత్సవం ఘనంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శంకర్పల్లి ప్రజలు భక్తులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు






# ఆర్థిక అభివృద్ధికి జీవిత బీమా పథకం ఎంతో దోహద పడుతుంది

**ఎస్బిఐ డిప్యూటీ మేనేజర్ ఇప్ప రవీందర్ రెడ్డి**

**భువనగిరి క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:**సామాన్య ప్రజల మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక అభివృద్ధికి జీవిత బీమా పథకం ఎంతో దోహదపడుతుందని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ మేనేజర్ ఇప్ప రవీందర్ రెడ్డి అన్నారు. భువనగిరి ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ మేకర్ 2024- 25 సంవత్సరానికి క్లబ్ క్వాలిఫైయర్ గా భువనగిరి బ్రాంచ్ టిఎస్ టు ఏరియా టాపర్స్ బద్దం సాయికిరణ్ రెడ్డి బెస్ట్ అవార్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డులు దక్కించుకోవడం ఎంతో గర్వకరణంగా ఉందని అన్నారు. తనను సహకరించిన ప్రజలకు రుణపడి ఉంటాను అని తెలిపారు. భువనగిరి బ్రాంచ్ కి అవార్డు దక్కించుకోవడం తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి భువనగిరి జిల్లా బ్రాంచ్ కి అవార్డు దక్కడం వల్ల కృషి పట్టుదలతో అంచలంచెలుగా ఎదగాలని భవిష్యత్తులో ఆర్థికంగా అభివృద్ధి చెంది స్థిరపడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ పొదిలి కృష్ణ, బ్రాంచ్ మేనేజర్ ఆదం రూతు,భువనగిరి బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దైవ భక్తికి త్యాగ నిరతికి బక్రీద్ ప్రతీక

**త్యాగానికి,సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ**

**టిజెయు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్**

**మోటకొండూర్ క్రైమ్ మిర్రర్:యాదాద్రి భువనగిరి జిల్లా:** త్యాగానికి,సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్. షానూర్ బాబా అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని శనివారం రోజునా మోటకొండూర్ మండల కేంద్రంలోని మజీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్. బురాన్ ఆధ్వర్యంలో ఈద్గా వద్ద ఈదుల్ అదా నమాజు ముస్లిం సోదరులతో కలసి ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లీం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు షానూర్ మాట్లాడుతూ బక్రీద్ అనేది త్యాగానికి,విశ్వాసానికి, అల్లాహ్‌కి విధేయతకు ప్రతీక. ప్రవక్త ఇబ్రాహీం (అలైహిస్సలాం) చేసిన త్యాగం మనందరికి నిస్వార్థత, ధైర్యం, భక్తి అనే విలువల్ని గుర్తు చేస్తుంది. ఈ పండుగ సారాంశం మనం పంచుకునే ప్రేమలో,సహనంలో, మానవత్వంలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు మాజీ కోఆప్షన్ సభ్యులు మొహమ్మద్ బురాన్,ఉపాధ్యక్షులు అఫ్జల్,జహంగీర్,మునీర్ అన్వర్ మంజూర్ జాంగిర్ మోహిన్, గౌస్, ఖలీల్, కాజా, కాజా, అక్బర్, సలీం,చాన్, మౌలానా,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



# వికసిత్ భారత్ - మన మోదీ గ్యారంటీ

**చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన**

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లింగోజిగూడెంలోని చీకోటి విజయలక్ష్మీ గార్డెన్ లో వికసిత్ భారత్, అమృత కాలం, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఆధ్వర్యంలో చౌటుప్పల మున్సిపాలిటీ కార్యాశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్ పాల్గొని మాట్లాడుతూ... భారత ప్రధానమంత్రి ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాలకు ఆషా జ్యోతిగా మారారు అని అన్నారు. అనంతరం కడారి కల్పన మాట్లాడుతూ... పహల్గామ్ లో ఉగ్రవాదులు అభం, శుభం తెలియని అమాయకులను బలిగొన్న సందర్భంగా భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ చేపట్టి పాకిస్తాన్ ఉగ్రవాదులను అంతం చేసి భారత మహిళల సింధూరానికి రక్షణగా నిలబడ్డ మన జవానులకు వందనాలు తెలుపుతూ... వికసిత్ భారత్ - మన మోదీ గ్యారంటీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి,



చినుకని మల్లేష్ యాదవ్, ఆలే చిరంజీవి, పోలోజు శ్రీధర్ బాబు, కట్ట కృష్ణ, వనం ధనంజయ, తడక సురేఖ, నల్ల అంజయ్య, అమృతం దశరథ, గోశిక పురుషోత్తం, కడారి ఐలయ్య యాదవ్, తోకల సాయికుమార్, బుడ్డ సురేష్, గోశిక నీరజ, పాలెం అశోక్ గౌడ్, నల్ల శివప్రసాద్, గుండెబోయిన వేణు, వంగాల రమాకాంత్, ఊదరి రంగయ్య, గోపనగోని లింగస్వామి, ఒరగంటి భాను ప్రకాష్, ఎడ్ల మహేశ్వర్ రెడ్డి, ఎర్రగోని మల్లేశం, బంగారు రమేష్, జట్ట కృష్ణవేణి, కోయడ శ్యామల, ఎడ్ల జగన్, బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్, ఇటికాల దామోదర్ రెడ్డి, కానుగు శేఖర్, బొల్లమోని శ్రీశైలం, హరికృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వగురు దేశంగా భారతదేశం ఆవిర్భావించాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ సూచన మేరకు దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వికసిత్ భారత్ అమృత కాలం, సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన పథకాలను ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత గురించి మరియు 30 రోజుల కార్యచరణ గురించి చర్చించడానికి మీర్పేట్ కార్పొరేషన్ 2 అధ్యక్షులు తులసి ముకేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మండల కార్యశాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 2047 నాటికి వికసిత్ భారత్ విశ్వగురు దేశంగా భారతదేశం ఆవిర్భావించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ సోమేశ్వర, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు సత్తయ్య, కాసిరెడ్డి వేంకటేశ్వర రెడ్డి,



కాశీరాం, జగన్ ముదిరాజ్, గోపీనాథ్, అమరేందర్ రెడ్డి, రమేష్ ముదిరాజ్, వేణుగోపాల్ రెడ్డి, దామోదర్ రెడ్డి, సుధాకర్ నేత, మల్లేష్, రంగా రెడ్డి, మల్లికార్జున్, సిద్దాల శ్రీనివాస్, సుభాష్ గౌడ్, రాజు చారి,శ్రీనివాస్ నాయక్, రవీంద్ర, సురేష్, ఆనంద్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# రాందేవ్ రావు ఆస్పత్రికి ప్రపంచ పర్యావరణ దినోత్సవ హరిత పురస్కారం

**హరిత పురస్కారం లభించడంతో హర్షించిన రాందేవ్ రావ్ ఆస్పత్రి సీఈవో డా. యోబు**

**కూకట్ పల్లి, జూన్ 07 (క్రైమ్ మిర్రర్) :** ప్రకృతిని రక్షించే దిశగా అంకితభావంతో చేసిన కృషికి గుర్తింపుగా మా సంస్థ రాందేవ్ రావ్ ఆసుపత్రి కి ఈ సంవత్సరం యశోద హాస్పిటల్, హెల్ప్ ఆర్గనైజషన్ సంయుక్తంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాందేవ్ రావ్ ఆసుపత్రి కి హరిత పురస్కారం లభించినందుకు ఎంతగానో హర్షిస్తున్నామని రాందేవ్ రావ్ ఆస్పత్రి సీఈవో డాక్టర్ యూబు అన్నారు. రాందేవ్ రావ్ ఆసుపత్రి తరుపున ఈ అవార్డు ని సీఈఓ డా. ఎన్ యోబు, డా. స్వాతి రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్ పల్లి లో రాందేవ్ ఆసుపత్రి ని కూకట్ పల్లి ఊపిరితిత్తులు (లంగ్స్ అఫ్ కూకట్ పల్లి) గా అభివర్ణించడం జరిగిందని అన్నారు. ఈ పురస్కారం పచ్చదనం, పరిరక్షణ గురించే కాకుండా సేఫ్ బయో మేడికల్ వాడకం, ఎస్ టి పి, సోలార్ వాడకం గురించి కూడా పరిణలోకి తీసుకొని



ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణ, మొక్కల నాట్లు, ఆకుపచ్చ పరిసరాల ఏర్పాటులో మా సంస్థ చేసిన నిరంతర శ్రమకు ఈ పురస్కారం ఒక ప్రేరణగా నిలుస్తుందని, ఈ గౌరవం మాకు లభించినందుకు అందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ విజయానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ మనఃపూర్వక కృతజ్ఞతలు, భవిష్యత్తులో కూడా మరింత ఉత్సాహంగా పర్యావరణ హిత కార్యకలాపాలు కొనసాగిస్తామని వారు తెలిపారు.

# కంఠ మహేశ్వరుడికి బిఆర్ఎస్ నేతల ప్రత్యేక పూజలు

హాజరైన మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జి క్యామ మల్లేష్.

**మర్రిగూడ (క్రైమ్ మిర్రర్):-** మండలంలోని యరుగండ్లపల్లిలో గల శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయంలో, శనివారం విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ మునుగోడు ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జి క్యామ మల్లేష్, మాజీ కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరై, శిఖర కలశ ప్రతిష్టాపనలో పాల్గొని వారు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, భగవంతుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. పండుగలు సంస్కృతి సాంప్రదాయాల మనుగడకు తోడ్పడతాయన్నారు. ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తన కలిగి ఉండి, భగవంతుడి ఆశీస్సులు పొందాలని వారు కోరారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆలయ పునర్నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.. వారితో పాటు మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్ గౌడ్, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, సహకార సంఘం చైర్మన్లు పందుల యాదయ్య గౌడ్, బాలం నరసింహా, మాజీ ఎంపీటీసీలు ఊరి పక్క



సరితనగేష్, మారగోని రామన్న మాజీ సర్పంచులు చెరుకు లింగం గౌడ్, అయిలి లక్ష్మీనరసింహ, సీనియర్ నాయకుడు రామిడి వెంకట రమణ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు ముద్దం శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమానికి హాజరైన నాయకులను, గౌడ సంఘం పెద్దలు శాలువాలతో సన్మానించారు. అనంతరం బీఆర్ఎస్ యువజన నాయకుడు వల్లంల విమలసంతోష్ యాదవ్ దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కంఠమహేశ్వర స్వామి ఉత్సవ కమిటీ సభ్యులు, గౌడ సంఘం నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దాదే వెంకట్ పటేల్ జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన సహ పాత్రికేయులు



**కూకట్ పల్లి, జూన్ 07 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో వాయిస్ స్టూడియో న్యూస్ ఛానల్ లో పనిచేస్తున్న సీనియర్ పాత్రికేయుడు, మున్నూరు కాపు తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కోఆర్డినేటర్ గా విధులు నిర్వహిస్తున్న దాదే వెంకట్ పటేల్ జన్మదిన వేడుకలు ఆంధ్రప్రభ సీనియర్ రిపోర్టర్ దాసరి రాహుల్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సహపాత్రికేయులు తెల్ల హరికృష్ణ పటేల్, ఇప్ప రాకేష్ పటేల్, పంతం వెంకటేష్ పటేల్, కుల్ల రాజు పటేల్, గంగరాజు, మారుతి సాగర్, చంద్ర లతో కలసి కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆ భగవంతుని వేడుకున్నారు. మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరంలో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని వారు కోరారు.

# త్యాగం, ప్రేమ, సమానత్వానికి ప్రతీక బక్రీద్ పండుగ

ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, జూన్ 07 (క్రైమ్ మిర్రర్) :**త్యాగం, ప్రేమ, సమానత్వానికి ప్రతీక బక్రీద్ పండుగ ప్రతీక అని అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ చౌరస్తా వద్ద ఉన్న ఈద్గా గ్రౌండ్లో ముస్లిం మైనార్టీ, ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలకు ముఖ్యఅతిథిగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా డివిజన్ లోని ప్రజలందరూ అన్ని పండుగలు కలిసిమెలసి చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పేదల రక్షణ కోసం నిరంతరం పోరాటం చేసేది ప్రధాని నరేంద్ర మోడీ

బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

**కూకట్ పల్లి, జూన్ 07 (క్రైమ్ మిర్రర్) :** నిరుపేదల రక్షణ కోసం నిరంతరం పోరాటం చేసే ఏకైక వ్యక్తి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ తులసీనగర్ లో ఉన్న రేషన్ షాప్ ముందు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ డివిజన్, బిజెపి అద్యక్షులు ఎత్తరి రమేష్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు రవీందర్ రావు, నరేందర్ రెడ్డి, స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాదాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ రానున్న వర్షాకాల నేపథ్యంలో దేశంలో ఉన్న పేదలందరికీ మూడు నెలల ఉచిత బియ్యాన్ని ఒకేసారి ముందస్తుగా అందిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలుపుతున్నం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్న విషయాలు ప్రజలకు తెలవక రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తుందన్న భ్రమలో ఉంటున్నారని అందుకే ప్రతి రేషన్ షాప్ లో ప్రధాని నరేంద్ర మోడీ




ఫోటోను పెట్టాలని అన్నారు. ఏలాంటి విపత్తు వచ్చినా కూడా ప్రజలు ఆకలితో ఉండకూడదన్న ఆలోచనతో మోడీ పేద ప్రజల కోసం ఆలోచన చేసి గొప్ప నిర్ణయం తీసుకుని పేదల పక్షపాతిగా నరేంద్ర మోడీ చరిత్రలో నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కమలాకర్ రెడ్డి, కుమార చారి, శ్రీనాథ్, కవిత, కమల్, శ్రీకాంత్, సుబ్బారావు, రాహుల్, రమేష్, సిరి తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు పోలీస్ శాఖ తరపున శుభాకాంక్షలు -ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):-** బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా పండుగను నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పటిష్ట బందోబస్తు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు.. మతసామరస్యానికి ప్రతీకగా బక్రీద్ పండుగ ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.. బక్రీద్ పండుగ నేపథ్యంలో ప్రజలకు ఏలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్స్ ఏర్పాటు చేసి, అవసరం ఉన్న చోట పోలీస్ పికెట్స్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రజలంతా మతసామరస్యాన్ని కాపాడుకుంటూ సామరస్యంగా, శాంతియుతంగా, పరస్పరం ఇతర మతాలను గౌరవించుకుంటూ, తమ పండగలను సంతోషంగా



జరుపుకోవాలన్నారు.. సామాజిక మాధ్యమాలలో తప్పుడు ప్రచారాలు చేస్తూ, లాఅండ్ఆర్డర్ కు ఇబ్బంది కలిగేలా చేసే వారు ఎంతటి వారైనా సరే చర్యలు తప్పవని హెచ్చరించారు.. ప్రజలు సామాజిక మాధ్యమాలలో వచ్చే వదంతులను నమ్మకూడదని సూచించారు.. సోషల్ మీడియా పై పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎవరైనా వివాదాస్పదంగా పోస్టులు చేస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.. జిల్లా ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కానీ సంబంధిత పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించాలన్నారు..దగ్గరుండి ఆయా ప్రాంతాల పరిస్థితులను ఆయన పరిశీలించి, అధికారులకు సూచనలు ఇచ్చారు..ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎస్పీ శివరాంరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..